నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,16 అక్టోబర్ 2024

గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ కార్యక్రమం

- ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

అంబాజీపేట,మేజర్‌న్యూస్ : పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల పేరిట చేపట్టిన గ్రామీణఉపాధిహామీ పనులకు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధిపై దృష్టి సాధించిందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి పల్లె పండుగ పేరుతో ప్రాణాళికలు రచించిందన్నారు. గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా వాకలగరువులో 5 పనులకు రూ.25 లక్షలు,తొండవరంలో 9 పనులకు రూ.25 లక్షలు, నందంపూడిలో 2 పనులకు రూ.9 లక్షలు, మాచవరంలో 7 పనులకు రూ.49 లక్షలు, కె.పెదపూడిలో 3 పనులకు రూ.18 లక్షలు, చిరతపూడిలో ఒక పనికి రూ.10లక్షలు, ఇసుకపూడిలో 5 పనులకు రూ.20లక్షలనుగ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి మంజూరయ్యాయన్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులతో ఈ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లు నాగాబత్తుల శాంతకుమారి, పేరాబత్తుల దొరబాబు, మద్దింశెట్టి దొరబాబు, ఎంపీటీసీ వాకపల్లి దొరబాబు, గణపతి వీర రాఘవులు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, బొంతు పెదబాబు, మైపాల తాతాజీ, నాగాబత్తుల సుబ్బారావు, వివిధ గ్రామాల వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టూరిజం బోట్లు,రిసార్ట్స్ నిబంధనలు పక్కాగా పాటించాలి

- ఐటీడీఏ పీవో సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ

రంపచోడవరం,మేజర్‌న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో టూరిజం బోట్లు, రిసార్ట్స్ ప్రభుత్వ నిబంధనలు పక్కాగాఅమలుచేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టాసింహాచలం టూరిజం బోట్ల యాజమాన్యానికి, రిసార్ట్స్ యజమానులను ఆదేశించడం జరిగింది. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం ఏజెన్సీ ప్రాంతం పరిధిలోని తాసిల్దార్లు,డిప్యూటీతాసిల్దార్లు,టూరిజంబోట్లు యాజమానులు, రిసార్ట్స్ యాజమానులు, ఫారెస్ట్ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు,ఎంపీడీవోలు, పంచాయితీ కార్యదర్శులు, పర్యాటకశాఖ అధికారులతో టూరిజం ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు రక్షణ చర్యలుఏర్పాటుచేసే విషయంపై రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ దేవీపట్నం మండలంలో పాపికొండలు పర్యాటక కేంద్రంపరిధిలో తిరిగే బోట్లు టూరిజంశాఖకు సంబంధించిన అనుమతులు పక్కాగాఉండాలన్నారు. టూరిజం బోట్లు ఉదయం 9:45కు బయలుదేరి తిరిగి 5 గంటల 15 నిమిషాలకు చేరుకోవాలని బోట్ల యాజమాన్యానికి ఆయన ఆదేశించడం జరిగింది. టూరిజం బోట్లలో టూరిస్టులకు రక్షణ కవచాలు పక్కాగా బోట్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. టూరిజం ప్రాంతాలకు సంబంధించిన మండలాల్లో తాసిల్దార్లతో, ఎంపీడీవోలతో, సర్కిల్ ఇన్స్పెక్టర్లతో, ఫారెస్ట్ రేంజ్ అధికారులతో పర్యాటకుల భద్రత కోసం కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయనఅన్నారు.ప్రతిపర్యటక బోట్లో టూరిస్ట్‌ల భద్రత కోసంకరపత్రాలు తయారుచేసి టూరిస్టులకు అవగాహన కల్పించే విధంగా కరపత్రాలు పంపిణీ చేయాలని ఆయన అన్నారు. ప్రతిరోజు ఒక్కొక్క బోటులో ఎంతమంది టూరిస్టులను తీసుకొని వెళ్లి తీసుకువచ్చుచున్నది రిజిస్టర్‌లోపేర్లతో సహానమోదు చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతము తుఫాను కారణంగా ఈనెల 17వ తారీకు వరకు పర్యటక ప్రాంతాలను నిలిపివేయడం జరిగిందని, అదేవిధంగా తుఫాను తగ్గిన తర్వాత పర్యాటక ప్రాంతాలను తిరిగి అనువర్తించడం జరుగుతుందని ఆయన తెలిపారు.బోటు యాజమాన్యం యూనియన్‌లో

ఉన్న లేకపోయినా ప్రభుత్వా నిబంధనలు పక్కాగా అమలు చేయాలని ఆయన అన్నారు. పర్యాటక బోట్ల యజమానులకు ప్రభుత్వ నిబంధనలు ఎప్పటికప్పుడు వాట్సాప్ గ్రూపులో తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పర్యాటక ప్రాంతాలలోని రిసార్ట్స్ పరిధిలోని 500 మీటర్లవరకుపారిశుద్ధ్యకార్యక్రమాలురిసార్ట్స్‌యాజమాన్యం నిర్వహించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ఎంతమంది గిరిజనులు రిసార్ట్స్ నిర్వహించుచున్నది అదేవిధంగా ఏజెన్సీలో ఎన్ని రిసార్ట్స్ ఉన్నవి ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలోని రిసార్ట్స్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏమైనా నిర్వహించిన ఎడలఅటువంటి వాటిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ పర్యటకప్రాంతాలలో రక్షణకవచాల గురించి ఎక్కడికక్కడ హెచ్చరికలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా ఎక్కడికి అక్కడ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.రంపచోడవరం నుండి మారేడుమిల్లి మారుమూల ప్రాంతాలలో పర్యటక కేంద్రాలలో అక్కడక్కడ యుటర్నింగ్‌లలో ప్రమాదాలు జరక్కుండా జంగిల్ క్లియరెన్స్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చే కార్తీక మాసం నుండి పర్యటకులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని ట్రాఫిక్ సమస్యలు లేకుండా తగు చర్యలుతీసుకోవాలనిసంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ ప్రాంతంలోని టూరిజం అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు.పర్యాటక ప్రాంతానికి వచ్చిన టూరిస్టులు ఎక్కడబడితే అక్కడ తిని పారేసే చెత్తాచెదారం వేయకుండా ఎక్కడికి అక్కడ చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. పర్యటక ప్రాంతాల్లో సేకరించిన వాటర్ బాటిల్స్, పాలిథిన్ కవర్లు, పొడి చెత్త తడి చెత్త ఏ విధంగా సేకరించుచున్నది పంచాయతీ కార్యదర్శులను ఆమె అడిగి తెలుసుకున్నారు.ఏజెన్సీలోని పర్యటక ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా అందరం కలిసి కలిసికట్టుగా కృషి చేయాలని ఆమె అన్నారు. ఏజెన్సీలో పర్యటక కేంద్రాలలో పర్యటకులకు ప్రమాదాల జరక్కుండా ఉండాలంటే ఇంకా ఏం చేయాలో రిసార్ట్ యజమానులను సబ్ కలెక్టర్ తెలియజేయగా పర్యాటక కేంద్రాలలో ముఖ్యంగా వాటర్‌ఫాల్స్ దగ్గర ఇనుప కంచెలు ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, రోడ్ల సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎక్కడికి అక్కడ పర్మినెంట్‌గా హెచ్చరికలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని మారేడుమిల్లి గ్రామానికి చెందిన గొర్లె అనుదీప్ సబ్ కలెక్టర్‌కితెలియజేయడం జరిగింది. అదేవిధంగా పర్యటక బోట్లు ప్రభుత్వ నిబంధనలు పక్కాగా అమలు చేయడం జరుగుతుందని బోట్ల యూనియన్ నాయకులు మురళి తెలియజేయడం జరిగింది.

ఈకార్యక్రమంలో తాసిల్దారులు కె.సుబ్బారావు, రామకృష్ణ,బి.రాజు, డిప్యూటీ తాసిల్దార్ బాలాజీ,సర్కిల్ఇన్స్పెక్టర్లు,సిహెచ్ గోపాలకృష్ణ, ఆర్.టి.రవికుమార్,ఫారెస్ట్ రేంజ్ అధికారిని అనుష, ఎంపీడీవోలు ఎస్.శ్రీనివాసరావు, జయంతి, సబ్ ఇన్స్పెక్టర్లుషరీఫ్, రాము,పర్యటకశాఖ అధికారి సాంబశివరావు,పంచాయితీకార్యదర్శులు,రిసార్ట్స్ యాజమాన్లు, పర్యటకు బోట్ల యాజమాన్లు పాల్గొన్నారు.

నన్నయలో అబ్దుల్ కలాం జయంతి

రాజానగరం,మేజర్‌న్యూస్ : మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం వీసీఆచార్య శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. "మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా యూనివర్సిటీ ఈసీ హాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విశ్వవిద్యాల అధికారులు నివాళులర్పిస్తున్నాను. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ దేశం కోసం, ప్రజల కోసం, విద్యార్థుల కోసం జీవితాంతం శ్రమించిన మహనీయుడు కలాం అని కొనియాడారు.విద్య,విజ్ఞాన,శాస్త్ర,సాంకేతిక రంగాలకు ఎనలేని సేవలందించిన కలాం చిరస్మరణీయుల అని నివాళులర్పించారు. ప్రజలందరికీ అబ్దుల్ కలాం ఆదర్శమూర్తిఅని, ఆయన ఆశయాలకు అనుగుణంగా జీవించాలని సూచించారు.ఈకార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.విజయనిర్మల, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో బాలికపై అత్యాచారం

- పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

కొత్తపేట,మేజర్‌న్యూస్ : మండలానికి చెందిన ఓ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసిన ఘటనలో బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళ్తే మండలంలోని అవిడి పెదపేటకు చెందిన వరసాల కృష్ణ బాబు (22) కొబ్బరికాయవ్యాపారం చేసుకుంటున్నాడు.అదే గ్రామానికి చెందిన మైనర్ బాలిక(17) 2018 లో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది.ఈ ప్రేమ పేరుతో యువకుడు మోసం చేసి ఆ బాలికపై అత్యాచారం చేశాడు.ఈ విషయాన్ని బాలిక కుటుంబసభ్యులకు చెప్పడంతో స్థానిక పోలీసులనుఆశ్రయించి ఫిర్యాదు చేశారు.జరిగిన సంఘటనపై కొత్తపేట డిఎస్పీ వై.గోవిందరావు విచారణ జరిపి ముద్దాయిని అరెస్ట్ చేసి మంగళవారం కోర్టులో హాజరుపరిచాగా 15 రోజులు రిమాండ్ విధించారు.

ఘనంగా అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు

పిఠాపురం, మేజర్ న్యూస్ : మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త భారతరత్న డా. ఏ.పి.జే అబ్దుల్ కలాం 93వ జన్మదిన వేడుకలు పిఠాపురం దంగేటి సత్యనారాయణ మూర్తి అండ్ సన్ పెట్రోల్ బంక్ ఆవరణలో ఏ టూ జెడ్ సారా శేఖర్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వక్తలు మాట్లాడుతూ...మిసైల్ మేన్‌గా పేరుపొందినఏపీజే అబ్దుల్ కలాం క్షిపణి రంగంలో అనేక ప్రయోగాలు చేసి మన దేశ రక్షణ రంగానికి అనేక సేవలందించారని, భారతదేశ 11వ రాష్ట్ర పతిగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడి ప్రజల రాష్ట్రపతిగా పేరు పొందిన గొప్ప వ్యక్తి శక్తి అని, చదువుతోనే ఏదైనా సాధించగలం అనే ఉద్దేశ్యంతో వారు విద్యార్థులకు విద్యను బోధించడమలోనే తృప్తి చెందారని అన్నారు. భారత రత్న బిరుదుతో మన దేశం వారిని గౌరవించిందన్నారు. ఆ మహనీయుల జీవిత చరిత్రను ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొండేపూడి శంకర్రావు, డా.సూర్యనారాయణ మాట్లాడుతూ...కలాంవిగ్రహాన్ని కట్టించిన శేఖర్ కొనియాడారు. దాతల సాయంతో డొక్కా సీతమ్మ విగ్రహాన్ని కూడా కట్టించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హాజరైన భారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గట్టి శ్రీకృష్ణ దేవరాయలు, డాక్టర్ సూర్యనారాయణ, రేలంగి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ శ్రీరమణి తహశీల్దార్లతో సమీక్ష

పెద్దాపురం, రూరల్, మేజర్‌న్యూస్ : పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం డివిజన్ పరిధిలో గల తహశీల్దార్లతో పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పిజెఆర్ఎస్, క్రమశిక్షణ కేసులు పెండింగులో ఉన్న విచారణ నివేదికలు, ఎస్సి, ఎస్టి, పిఓఏ చట్టం 2015 క్రింద పరిహారం చెల్లింపుల కోసం నివేదికల పెండెన్సి, ఎన్నికల కార్యకలాపాలు, గ్రాడ్యుయేట్స్ & టీచర్స్ ఎంఎల్‌సి రివిజన్, సెక్షన్ 22ఏ, డబ్లూఏ మ్యాపింగ్ మరియు నీటి పన్ను సేకరణ, ఓటిసి స్పెషల్ డ్రైవ్, విజిలెన్స్ కేసులు, వెబ్‌ల్యాండ్ దిద్దుబాట్లు, ఆర్వోఆర్ కేసులు, పీరియాడికల్స్, వరదలు-యుటిలైజేషన్, సర్టిఫికెట్లు, బిల్లులు, ప్రభుత్వ భూములు ఆక్రమణ , ఉచిత హోల్డ్ భూముల ధృవీకరణ 2003కు ముందు, 2012-24 నుండి అన్యాక్రాంతమైన భూముల ధృవీకరణ, బర్తల్ గ్రౌండ్స్ కోసం భూముల గుర్తింపు, డంపింగ్ యార్డ్‌ల కోసం భూముల గుర్తింపు, నగర్ వనం కోసం భూముల గుర్తింపు, జైలు భూముల కోసం భూముల గుర్తింపు, ఎస్‌టిపిఎస్ వంటి అంశాలపై ఆర్డీఓ శ్రీరమణి సమీక్షించారు. అనంతరం మండలాల వారీగా సమీక్షించి, తహశీల్దార్లకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, డివిజన్‌లోని తహశీల్దార్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాల ల్యాబ్ వినియోగాన్ని పెంచాలి

- పీఎంశ్రీ నిధులను సకాలంలో ఖర్చు చేయాలి
- డిప్యూటీ కలెక్టర్ మరియు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ.మధుసూదన్ రావు

రామచంద్రపురం, మేజన్ న్యూస్ : గణితం, ఇంగ్లీష్‌లో మెలకువలు సులభంగా నేర్చుకునేందుకు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పాల్ ల్యాబ్స్ ను సమర్థవంతంగా విద్యార్థులు వినియోగించుకునే విధంగా ఉపాధ్యాయుల పర్యవేక్షణ చేయాలని డిప్యూటీ కలెక్టర్ మరియు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఏ మధుసూదన్ రావు పిలుపునిచ్చారు. మండలంలోని ద్రాక్షారామ జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న పాల్ ల్యాబ్ పరిశీలించారు. ప్రతి విద్యార్థి పాల్ ల్యాబ్ ను వినియోగించుకునే విధంగా గణిత ఆంగ్ల ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందుగా ఆయన పీఎంసి పాఠశాలలుగా ఎంపికైన హసన్ బాధ ఎస్ఐజి మున్సిపల్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. ఈ సందర్భంగా మధుసూదనరావు మాట్లాడుతూ జిల్లాలో 31 పాల్ ల్యాబ్స్ ఉన్నాయన్నారు. మొదటి దశలో 21 రెండవ దశలో ఐదు ఉన్నత పాఠశాలలో పిఎంసి పాఠశాలలుగా ఎంపికయ్యాయన్నారు. ప్రతి పీఎంసీ పాఠశాలకు ఆటస్థలం అభివృద్ధికి ఒక్కో పాఠశాలకు 5 లక్షల రూపాయలు వంతెన నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. జిల్లాలో ఏడు కెమిస్ట్రీ ల్యాబ్స్ కు 1.09 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. పాఠశాలల్లో పీఎంసి నిధుల వినియోగంపై ఆయన ప్రధానోపాధ్యాయులు సుందరి, మాధవలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు, ఐఈ కోఆర్డినేటర్ ఎం.వి.వి. సత్యనారాయణ, మండల విద్యా శాఖాధికారులు ఎం.శ్రీనివాస్, వి.నాగేశ్వరి, జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- వైభవంగా పల్లె పండుగ వారోత్సవాలు - పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తుందని, పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని అందుకే గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని ఆత్రేయపురం, ఉచ్చిలి, వసంతవాడ, తాడిపూడి, కట్టుంగ గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆత్రేయపురం గ్రామం కుమ్మరగూడెంలో 18 లక్షల రూపాయలతో అలాగే పెదపేటలో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఉచ్చిలి గ్రామం జంగాలపేటలో 20 లక్షల రూపాయలతోని రిమ్తున్న శంకుస్థాపన మరియు వసంతవాడ గ్రామం ఎస్సి కాలనీలో 17 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు, డ్రైన్ కు శంకుస్థాపన చేశారు. తాడిపూడి గ్రామంలో శెట్టిబలిజ ఏరియాలో 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు, డ్రైన్ కు శంకుస్థాపన అలాగే కట్టుంగ గ్రామంలో 20 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంకు వద్ద నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవరోజు పల్లె పండుగ కార్యక్రమం విజయవంతంగా సాగిందని తెలిపారు. గత జగన్ ప్రభుత్వ పాలన వైఫల్యాలతో గ్రామాలు అభివృద్ధి లేక విలవిలలాడాయని, నేడు పండుగలా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, గ్రామాల్లో ఈ అభివృద్ధి ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో గ్రామాల అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), ముళ్ళపూడి భాస్కరరావు, తోటకూర సుబ్బరాజు, కాయల జగన్నాధం, ముదునూరి రామ్ బద్రిరాజు, కంఠంశెట్టి శ్రీనివాస్, దండు రాంబాబు, భీమరాజు, దొడ్డపనేని త్రినాధరావు, మద్దింశెట్టి సత్యనారాయణ, గెడ్డం సుధా, గాదిరాజు రామకృష్ణంరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ మూర్తి అబ్దుల్ కలాం

- డాక్టర్ బిఈవిఎల్ నాయుడు

కాకినాడ, మేజర్‌న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఎపి జెఅబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలను నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు.

పరిశోధకులు, ఎందరికో స్ఫూర్తి ప్రదాత, పట్టుదలకు, అకుంఠిత దీక్షకు, క్రమశిక్షణకు, నిజాయితీకి నిలువెత్తు రూపం అయిన డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ సందర్భంగా భారతరత్న అబ్దుల్ కలాం చిత్రపటానికి డాక్టర్ బిఈవిఎల్ నాయుడు పూలమాలలు వేసి నమస్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మహాత్ముల జన్మదిన వేడుకలు జరుపుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత అని అన్నారు. కలామ్ గారి సిద్ధాంతాల పట్ల నమ్మకం కలిగి ప్రవర్తించాలని, వారి జీవిత విషయాలను విద్యార్థులు తప్పకుండా చదవాలని అన్నారు. డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొని, అకుంఠిత దీక్షతో చదువుకుని పరిశోధనలో ఖ్యాతి ఘడిస్తూ భారత కీర్తి కిరీటాన్ని దిగంతాలకు వ్యాప్తి గావించిన ఆదర్శ మూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, గౌరీ ప్రియ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

కాలం మారింది...

- గొప్ప ప్రారంభం అంటూ... బ్రాందీ షాపుల బోర్డులు
- ముక్కున వేలేసుకుంటున్న ప్రజలు

పిఠాపురం,మేజర్‌న్యూస్:కాలం మారింది..గతంలో గ్రంథాలయాలు విద్యాలయాలు, ఆలయాలు, అన్న దాన సత్రాలు, సామాజిక సేవా కేంద్రాలు చాలా ఘనంగా ప్రారంభించే వారు.వాటిని ప్రారంభించే దాతలు ప్రారంభోత్సవాల సమయంలో ఘనంగా లేదా గొప్పగా ప్రారంభిస్తూ... సగర్వంగా చెప్పుకునేవారు. రాను రాను...కాలం మారిన తర్వాత గొప్పగా ప్రారంభం అనే మాట కాస్త పరిధి దాటి వస్త్ర దుకాణాలు, నిత్యవసర వస్తువులు లభించే మాల్స్, సినిమా థియేటర్లు, పెద్ద పెద్ద హోటళు, బిర్యానీ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు గొప్ప ప్రారంభం అనే బోర్డులను పెట్టడం చూసాం. ఈ గొప్ప ప్రారంభం అనే బోర్డులు కాస్త పరిధి దాటి... "బ్రాందీ షాపు గొప్ప ప్రారంభం" అని బహిరంగ ప్రచారం చేసే వరకు వెళ్ళింది. పై బోర్డులలో కనిపిస్తున్న చిత్రాలు ఆధ్యాత్మిక కేంద్రం పిఠాపురంలో కనిపించడం విశేషం. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీని తీసుకురావడంతో.. మద్యం షాపులు నిర్వహించుకునేందుకు లాటరీ విధానంలో అనుమతి పొందిన మద్యం వ్యాపారులు మద్యం వ్యాపారం ప్రారంభించేందుకు వ్యాపార సముదాయాలను సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో మందుబాబులను ఆకర్షించేందుకు గొప్ప ప్రారంభం బ్రాందీ షాపు అంటూ... బోర్డులని ఏర్పాటు చేశారు. ఈ బోర్డులను చూసిన ప్రజలు ఇదెక్కడి వింత అంటూ ఆశ్చర్యపోవడం కనిపించింది. నిజమే కదా మరి..! బ్రాందీ షాపు గొప్ప ప్రారంభం ఏమిటి అని చర్చించుకోవడం కనిపించింది. అందుకే "కాలం మారింది".

డిస్‌లెక్సియాపై అవగాహన ర్యాలీ

పెద్దాపురం, మేజర్‌న్యూస్ : డిస్‌లెక్సియా వారోత్సవాల సందర్భంగా మంగళవారం పెద్దాపురం పట్టణంలో స్థానిక లూథరన్ హైస్కూల్ నందు భవిత కేంద్ర సిబ్బంది, విద్యాశాఖాధికారి ఈరంకి ప్రభాకర శర్మ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓలు ప్రభాకర శర్మ, వి.ఆర్.కె.చౌదరిలు మాట్లాడుతూ విద్యను నేర్చుకునే విభిన్నతను కలిగియున్న విద్యార్థులను గుర్తించడానికి డిస్‌లెక్సియా వారం ప్రతీ సంవత్సరం అక్టోబర్‌లో జరుపుకునే గ్లోబల్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని, విద్యార్థులలో ప్రధానంగా చదవడం, రాయడం వంటి నైపుణ్యాలపై ప్రభావం చూపించి, తక్కువ తెలివి లేదా నేర్చుకునే లోపం దానిని గుర్తించి విద్యార్థుల అభివృద్ధికి తొడ్పాడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లూథరన్ హైస్కూల్ హెచ్ ఎం, స్థానిక స్కూల్ ఉపాధ్యాయులు, భవిత సిబ్బంది బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలి

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఉద్యోగులంతా చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజాజీవనానికి ఎలాంటి ఆటంకం కలక్కుండా చూడాలని చైర్ పర్సన్ సత్యవతి చలమయ్య అధికారులకు సూచించారు. మంగళవారం ఏలేశ్వరం నగర పంచాయితి చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య ఆధ్వర్యంలో నగర పంచాయతీ కార్యాలపు సిబ్బందికి, వార్డ్ సెక్రటరీలకు మీటింగ్ ఏర్పాటు చేసి వారికి ఏలేశ్వరం పట్టణ అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రజల ఇబ్బందులను తెలుసుకొని డ్రెయిన్లు, రోడ్లు అలాగే వీధి దీపాలు వాటియొక్క రిపేర్లు 10 దినములలో పరిష్కరించాలని సూచనలు అందజేశారు. ఈ సమావేశంలో కమిషనర్ ఎం.సత్యనారాయణ, టి.పి.ఓ జె డి అనంద్, ఏఈ అనుష, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

కూనవరం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పెద్దపులి పాదముద్రలు లభ్యం

కూనవరం, మేజర్ న్యూస్ : కూనవరం అటవీ శాఖ రేంజ్ పరిధిలో ఏడ్రాళ్లపల్లి పంచాయతీ తాటిలంక గ్రామంలో సోమవారం మధ్యాహ్నం పెద్దపులి పాదముద్రలను గ్రామస్తులు గుర్తించడం జరిగింది తదుపరి అటవీ శాఖకు సమాచారము ఇవ్వడంతో అవి పులి పాద ముద్రనే అని నిర్ధారించడం జరిగింది తదుపరి మంగళవారం మధ్యాహ్నం కూనవరం మండలం దుగుట్ట ప్రాంతంలో పులి పాద ముద్రలు గ్రామస్తులు గుర్తించడం జరిగింది, అటవీ శాఖకు సమాచారం ఇవ్వడంతో ఇది కూడా పెద్దపులి పాద ముద్రలేని నిర్ధారించడం జరిగింది, తాటి లంకలో పులి పాదముద్రలు దూగుట్టలోని పులి పాదముద్రలు ఒకటేనా లేదా రెండు పులుల అని అటవీశాఖ నిర్ధారించాల్సి ఉంది అడవి ప్రాంతంలో ఉన్న గ్రామాలైన బోధునూరు పాలగుడెం, మెట్ట రామవరం, తాటిలంక రామచంద్రపురం ,కన్నాపురం గ్రామాలలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అలాగే ఆ ప్రాంతాల్లో తిరిగే పశువులకు ఏమైనా అడవి జంతువులు నుండి ప్రమాదం జరిగినట్లయితే వెంటనే అటవీ శాఖ వారికి సమాచారం అందించే విధంగా ఉండాలని కోరుతున్నారు.

గాంధీజీ కన్న కలలు సాకారం గ్రామ స్వరాజ్య స్థాపన అభివృద్ధితో సాధ్యం

– పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

– అక్టోబర్ 20వ తేదీ వరకు పల్లెపండగ వారోత్సవాలు

నిడదవోలు,మేజర్న్యూస్ : పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాల కార్యక్రమం భాగంగా రెండో రోజు మంగళవారం నిడదవోలు రూరల్ మండలంలో పలు రోడ్లకు శంకుస్థాపన చేసినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఇందులో భాగంగా మంగళవారం నిడదవోలు రూరల్ మండలం విజ్జేస్వరం గ్రామంలో రు. 15.15 లక్షలతో 4 పనులకు సంబంధించి 326 మీటర్ల రహదారుల అభివృద్ధి చేయడం జరుగిందని మంత్రి అన్నారు. గోపవరం గ్రామంలో 25 లక్షల 24 వేల రూపాయలతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదులను మంత్రి కందుల దుర్గే ష్ ప్రారంభించారు. అనంతరం కలవచర్ల గ్రామంలో రు.17.10 లక్షలతో 3 పనులకు సంబంధించి 283 మీటర్ల రహదారుల అభివృద్ధి, జీడిగుంట గ్రామంలో రు.13.50 లక్షలతో 3 పనులకు సంబంధించి 283 మీటర్ల రహదారుల అభివృద్ధి, కోరుపల్లి గ్రామంలో రు. 13.62 లక్షలతో 3 పనులకు సంబంధించి128 మీటర్ల రహ దారుల అభివృద్ధి, పెండ్యాల గ్రామంలో రు.16.44 లక్షలతో 2 పనులకు సంబంధించి 274 మీటర్ల రహదారుల అభివృద్ధి,మునిపల్లి గ్రామంలో రు. 18.44 లక్షలతో 3పనులకు సంబంధించి 272 మీటర్ల రహదారుల అభివృద్ధి, వెలివేన్ను గ్రామంలో రు.39లక్షలతో 5 పనులకు సంబంధించి 769 మీటర్ల రహదారుల అభివృద్ధి,సెట్టిపేట గ్రామంలో రు. 15.05 లక్షలతో4పనులకు సంబంధించి 275 మీటర్ల రహదారుల అభివృద్ధి,తాళ్లపాలేం గ్రామంలో రు.15లక్షలతో 3పనులకు సంబంధించి 263 మీటర్ల రహదారుల అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కందుల దుర్గేష్ శంకుస్థాపన చేశారు.అభివృద్ధి పనుల్లో భాగంగా తొలుత సీసీరోడ్లు, డ్రెయిన్లు వంటి పనులకు ప్రాధాన్యతనిచ్చిన కూటమి ప్రభుత్వం త్వరితగతిన అన్ని పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టిందని, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతామని మంత్రి పేర్కొన్నారు. గత ఐదేళ్లలో గ్రామాలుఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనేఅభివృద్ధిపనులు పట్టాలెక్కాయని తెలిపారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులు మంజూరు చేయించుకున్న తొలి ఎమ్మెల్యే తానేనని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దాదాపు రూ.11 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డ్రెయిన్లు, ఆర్ అండ్ బి రోడ్లు, ఇళ్ల నిర్మాణం తదితర మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి గ్రామాలనుఅభివృద్ధి పథం వైపు తీసుకెళ్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ల పంపిణీ,రూ.1600కోట్ల రైతుబకాయిలువిడుదల వంటి కార్యక్రమాలను చేపట్టిందని గుర్తుచేశారు. పెన్షన్లను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచామన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలు ఇస్తూ భరోసా కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. సుదీర్ఘ పరిపాలన అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పేద ప్రజల కంట కన్నీరు తుడిచే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రపంచంలోనే ఉక్కు మనిషిగా పేరొందిన ప్రధాన మంత్రి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళుతందని అభిప్రాయపడ్డారు. కేబినెట్ భేటీ అనంతరం ప్రభుత్వంతో మాట్లాడి ఎర్రకాలువ ద్వారా నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి నేతలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటలో మత్స్యకారుడు మృతి

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : చేపల వేటలో మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన ఏలేశ్వరం ఏలేరు నదిలో మంగళవారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు అందించిన వివరాలు ప్రకారం. ఏలేశ్వరం నీలి పేటకు చెందిన మత్స్యకారుడు గుదే శ్రీను (52) ఉదయం 10 గంటలకు చేపల వేటకి వెళ్లి వల తో గాలి నింపిన చూపు పై వేటాడుతుండగా నీటి ఉధృతికి ప్రమాదవశాత్తు ఏలేరు నీటిలో పడి మృత్యువాత పడ్డాడన్నారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం ప్రతిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు . కాగా మృతుడు శ్రీనుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు వెల్లడించారు.

ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు - ఉచిత డీఎస్సీ శిక్షణకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ

–దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ అక్టోబర్ 21
–అక్టోబరు 22 నుంచి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవచ్చు
–పరీక్ష నిర్వహించే తేదీ అక్టోబర్ 27
– ఇన్చార్జి జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సందీప్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లాకు చెందిన షెడ్యుల్డ్ కులముల మరియు షెడ్యుల్డ్ తెగల అభ్యర్థులకు డి. యస్. సి. పరీక్ష కొరకు ఉచిత భోజన మరియు వసతి సౌకర్యములతో కూడిన మూడు నెలల పాటు శిక్షణ పొందుటకు ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా అభ్యర్థులు దరఖాస్తు నమోదు చేసుకొనుటకు తేది: 11.10.2024 నుండి తేది: 21.10.2024 వరకు అవకాశం కల్పించడ మైనదని ఇన్చార్జి జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి ఎమ్ సందీప్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిక్షణా తరగతులకు ఎస్.జి.టి.లకు ఇంటర్మీడియట్ తో పాటు డైట్ సెట్ మరియు టెట్, స్కూల్ అసిస్టెంట్స్ కు డిగ్రీ గ్రాడ్యుయేషన్ మరియు బి.ఈడి మరియు టెట్ విద్యార్హతలు కలిగినవారు అర్హులు అని పేర్కొన్నారు. అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం రూ.2,50,000/–ల లోపు ఉండాలన్నారు. అభ్యర్థులనీ ఆన్లైన్ / ఆఫ్–లైన్ పరీక్ష ద్వారా ఎంపిక చేయబడును. కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మీ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకొనుటకుఈఅవకాశమునుసద్వినియోగము చేసుకొనవలసినదిగా కోరారు.ఆన్లైన్ దరఖాస్తు నమోదు గడువు : 21.10.2024 వరకు.–హాల్ టికెట్స్ డౌన్ లోడింగ్ : 22.10.2024 నుండి 25.10.2024 వరకు.–పరీక్ష తేది:27.10.2024.
–మెరిట్ లిస్ట్ ప్రకటన తేదీ: 28.10.2024.
–జిల్లాల వారీగా ఎంపికైన వారి లిస్టు ప్రకటన: 30.10.2024.
–కోచింగ్ సెంటర్ వారీగాఅభ్యర్థులఎంపికతేదీ: 03.11.2024.
–కోచింగ్ మొదలుపెట్టు తేదీ: 06.11.2024.

జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రానికి పంచాయతీ నీటిని సరఫరా చేయాలి

– ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధి చేసే నీటిని పిల్లలకు అందజేయాలి
– కలక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : అంగన్వాడీ కేంద్రాలకు గ్రామ పంచాయతీల నుంచి కొళాయి కనెక్షన్ ద్వారా మంచినీటి సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియజేశారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో ఐసిడిఎస్ ఆర్డబ్ల్యూఎస్ పిఆర్ విద్యుత్ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంత్ మాట్లాడుతూ,అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు స్వచ్ఛమైన తాగునీరు అందజేయాలన్నారు. అందులో భాగంగా స్థానిక గ్రామపంచాయతీల నుంచి ట్యాప్ కనెక్షన్లను ఆయా అంగన్వాడి కేంద్రాలకు అనుసంధానం చేస్తూ చర్యలు చేపట్టాలని ఆ మేరకు ప్రతిపాదనను సిద్ధం చేయాలన్నారు. సదరు అంగన్వాడి కేంద్రాలకు పంచాయతి వాటర్ కనెక్షన్ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని ఆర్వో ప్లాంట్ కు అనుసంధానం చెయ్యాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులకి మనం తీసుకునే త్రాగునీరు కూడా ఒక కారణం అని, ఈరోజుల్లో ప్రతి ఒక్కరూ శుద్ధి చేసిన నీటిని మాత్రమే తీసుకొవడం జరుగుతున్నట్లు తెలిపారు. ఆమేరకు అధికారులు తగిన ప్రతిపాదనలతో రావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా విషయంలో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని పేర్కొన్నారు.ఐసిడిఎస్ అధికారులతో పంచాయతీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయం చేసుకొని నివేదిక అందచేయాలనిపేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్పిడి కే.కృష్ణకుమారి,జిల్లాఆర్డబ్ల్యూఎస్ అధికారి బి.వి.గిరి,ఎస్ఈ (విద్యుత్) కే.తిలక్కుమార్,ఎస్ఈ పంచాయతీరాజ్ ఎండి అల్లిముల్లా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పెద్దాపురం డివిజన్లో వర్షపాతం వివరాలు

పెద్దాపురం,,మేజర్న్యూస్ : పెద్దాపురం డివిజన్లోని 11 మండలాలలో మంగళవారం నమోదైన వర్షపాతాల వివరాలు. కోటనందూరు మండలం 27.4 మి.మీ., తుని 20.4 మి.మీ., రౌతులపూడి 26.8 మి.మీ., శంఖవరం 21.2 మి.మీ., ఏలేశ్వరం 6.0 మి.మీ., జగ్గంపేట 1.6 మి.మీ., కిర్లంపూడి 5.2 మి.మీ., ప్రత్తిపాడు 20.6 మి.మీ., తొండంగి 4.6 మి.మీ., పెద్దాపురం 13.8 మి.మీ., గండేపల్లి 12.4 మి.మీ., వర్షపాతం నమోదైనట్లు ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు

కొత్తపేట, మేజర్ న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు భారీ వర్షాలు,వరదలు సంభవించవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో,డివిజన్ మండల స్థాయిలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసినట్లు కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ తెలిపారు.ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.రానున్న ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయని ఈ నేపథ్యంలో వర్షాల పట్ల మండలస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.డివిజన్స్థాయిలో ఉన్నమండలరెవిన్యూ కార్యాలయాల్లో కొత్తపేట9059461848, అయినవిల్లి 9491575700, ఆలమూరు 8639507819, అంబాజీపేట 8142434999 ,ఆత్రేయపురం 8008803202, పి.గన్నవరం9010143248,రావులపాలెం 7780652319 వర్షాలు కారణంగా ఏసమస్య వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్డీవో తెలిపారు.ప్రజలు, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్నవారు, అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల కోసంపైన తెలిపినఫోన్నెంబర్లను సంప్రదించవలసిందిగా తెలిపారు.

సామర్లకోటలో బిజెపి నమోదు ప్రక్రియను వేగవంతం

సామర్లకోట,మేజర్న్యూస్ : బిజెపి ప్రోగ్రాం కమిటీ ఇన్చార్జ్ గోరపూడి చిన్నయ్య దొర సామర్లకోట పట్టణంలో సెప్టెంబర్ 2వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు పెద్దాపురం నియోజకవర్గ ప్రోగ్రాం కమిటీ ఇంచార్జ్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టారు, దీంట్లో భాగంగా మంగళవారం చివరి రోజు కావడంతో ఈయొక్క బిజెపి సభ్యత్వ నమోదు ప్రక్రియలను వేగాంతం చేశారు, ఈ యొక్క కార్యక్రమానికి కాకినాడ జిల్లా బిజెపి ఇంచార్జ్ రావూరి సుధా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, సామర్లకోట పట్టణం స్థానిక బల్ల మార్కెట్ సెంటర్ వద్ద, కోదండ రామపురం నందు మంగళవారం ఉదయం10 గంటల నుండి సభ్యత్వ నమోదు ప్రక్రియను నిర్వహించారు,ఈసందర్భంగా రావూరి సుధా మీడియాతో మాట్లాడుతూ దేశంలోనే అత్యధిక సభ్యత్వ నమోదు గల పార్టీ, బిజెపి అని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న పార్టీ బీజేపీని కొనియాడారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కిలిగడ్డ గంగరాజు , పెద్దాపురం నియోజకవర్గ సభ్యత నమోదు ఇంచార్జ్ డాక్టర్ గోరకపూడి చిన్నయ్య దొర, కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏడిద కృష్ణ, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు బక్కి వీర్రాజు, సంకవల్లి బాపిరాజు, వల్లూరు బుల్లయ్య, పెన్నాడ జగన్నాథం, యేలేటి రమేష్, మమ్ముట్టి సత్తి బాబు,భక్కి విజయ్ కుమార్, కొల్లి కీర్తి రత్న, కృష్ణం రాజు, వీర ప్రకాశరావు, భార్గవి, కాపవరపు కుమార్ తదితరనాయకులు కార్యకర్తలు పాల్గొనగా,ఈకార్యక్రమం పట్టణఅధ్యక్షులు కాటమరెడ్డి ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించటం జరిగింది.

ఖండవల్లి గ్రామంలో డ్రైన్లు పూడికతీతలు

పెరవలి, మేజర్న్యూస్ : ఖండవల్లి గ్రామంలో అక్టోబర్ 15వ తేదీ మంగళవారం లంకమాలపల్లి మెయిన్ డ్రైన్ మరియు యస్సి ఏరియా మెయిన్డ్రైన్ల పూడికతీత కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.నాగరాజు, వైస్ సర్పంచ్ అతికాల శ్రీను సెక్రటరీ చక్రవర్తి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, పంచాయతీ సిబ్బంది మరియు నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం

కొవ్వూరు, మేజర్న్యూస్ : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధియే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కొవ్వూరు మండలంలోని వేములూరు గ్రామం నందు పల్లె పండుగ వారోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు రాష్ట్రమంతటా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుం దన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు మరియు డ్రైనేజీలు నిర్మాణాలతోపాటు గ్రామాల్లో అవసరమైన సదుపాయాలను అందించాలని సంకల్పంతో ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో వేములూరు గ్రామంలోని 30 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగిందని ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.

అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలోనూ ఈ పల్లె పండుగ వారోత్సవాలు జరుగుతున్నాయని,రాబోయే రోజుల్లో కొవ్వూరు నియోజకవర్గం లో ఉన్న అన్ని గ్రామాలలోనూ రోడ్లు డ్రైనేజీల వ్యవస్థను అంచలంచెలుగా పూర్తిచేసి పల్లెల అభివృద్ధికి కృషి చేస్తానని ముప్పిడి అన్నారు. అంతేకాకుండా మంచినీటి వ్యవస్థను, మెరుగుపరచడంతోపాటు చెత్త వేయడానికి డంపింగ్ యార్డ్ లను ఏర్పాటు చేసిపల్లెల అభివృద్ధికి ఎన్డీఏ కూటమి కృషి చేస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం పల్లెల్ని పట్టించుకోకుండా నిర్వినియోగం చేయడం వల్ల పల్లెల్లో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు క్లస్టర్ ఇంచార్జ్ కళాధర్ చక్రవర్తి, గ్రామ ప్రెసిడెంట్ నిమ్మన ప్రసాద్, మండల రైతు అధ్యక్షులు అక్కిన రాంబాబు, తొమ్మిదో వార్డు నెంబరు వారాకుమారి మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్లు మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం 2005 వినియోగించుకోవాలి

– సమాచార హక్కు చట్టం సభ్యులు గేదెల శ్రీనివాస్

సామర్లకోట, మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12న ఈ చట్టం అమలులోకి వచ్చిందని నేటికి 19 సంవత్సరాలు పూర్తయింది సమాచార హక్కు చట్టం సభ్యులు గేదెల శ్రీనివాస్ తెలిపారు.ఈ చట్టం అమలులోకి తేవడానికి కీలకపాత్ర వహించిన వారిలో ముఖ్య ప్రముఖులు అరుణ్ రాయ్, శంకర్ సింగ్, నిఖిల్ రావు, అన్నా హజారే ఈ చట్టం తేవడానికి కీలకపాత్ర వహించారని అన్నారు. వారితో పాటు ఐపిఎస్ అధికారిణి కిరణ్ బేడీ ,ఐఎఎస్ అధికారి డా.జయప్రకాష్ నారాయణ ఈ చట్టం ప్రజలకు తెలియజేయడంలో కీలకపాత్ర వహించారు.నేటికీ 19సంవత్సరాలు పూర్తయిందనీ అయినా ఈచట్టం,సిటిజెన్ చార్టర్ ప్రజలకు ప్రభుత్వ అధికారులు విధుల్లో ఉపయోగించుకోవడానికి, ప్రభుత్వ విధుల్లో సక్రమంగా అమలు జరగపోవడానికి ఈ చట్టంలోని సెక్షన్ 4(1)(బి)17 అంశాలు ప్రభుత్వాధికారుల విధులు, వారి జీవిత భత్యాలతో సహా పొందుపరిచి, మూమెంట్ రిజిస్టర్ ప్రతి గ్రామం,మండలం, జిల్లా, రాష్ట్ర కార్యాలయంలో కూడా ప్రజలకు అందుబాటులో అమలు జరుగుతుందో లేదో నేటికీ ప్రజలు వివిధ కార్యాలయాలు వెళ్లినప్పుడు ఈ చట్టంలో పొందుపరిచిన అంశాలు అధికారుల విధులు నిర్వహణ ఆ కార్యాలయంలో పొందుపరచాలని తెలుపుతూ త్వరలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థల్లో ప్రభుత్వ అనుమతి పొంది తనిఖీ చేయడం,సూచనలు ఇవ్వడం జరుగుతుందని గేదెల శ్రీనివాస్ తెలిపారు.

సేవ్ ఎల్ఐసి, సేవ్ పాలసీహోల్డర్, సేవ్ ఏజెంట్, ఇదే మా నినాదం

– శాంతియుత నిరసన తెలియజేసిన ఏజెంట్లు – అన్ని వర్గాల వారి మద్దతు కోరిన ఏజెంట్లు

పెరవలి, మేజర్న్యూస్ : సేవ్ ఎల్ఐసి, సేవ్ పాలసీహోల్డర్, సేవ్ ఏజెంట్ ఇదే మా నినాదమని తణుకుబ్రాంచ్ఏజెంట్లు ముక్తకంఠం తోనినదించారు. వివరాల్లోకి వెళితే ఐఆర్డిఏ ఆదేశాల మేరకు అని ఎల్ఐసి యాజమాన్యం అక్టోబర్ 1వ తేదీ నుండి తీసుకువచ్చిన ఏజెంట్ల ప్రయోజనాలకు మరియు పాలసీదారుల ప్రయోజనాలకు నష్టంకలిగించే జీవోలకు వ్యతిరేకంగా అఖిల భారత స్థాయిలో అన్ని యూనియన్ల ఏజెంట్ల అందరూ ఉమ్మడిగా నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలో భాగంగా అక్టోబర్ 15 వ తేదీ మంగళవారం తణుకు బ్రాంచ్ ఆవరణలో ఏజెంట్స్ అందరూ ఐక్యంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏజెంట్స్ యూనియన్ నాయకులు వైవి శ్రీనివాస్, సలాది ఉదయభాస్కర రావు లు మాట్లాడుతూ దేశానికి వెన్నుముకగా నిలుస్తున్న ఎల్ఐసి సంస్థను నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్రలను 14 లక్షల పైగా ఉన్న ఏజెంట్లు అందరూ సంఘటితంగా తిప్పుకొట్టి సంస్థనుకాపాడుకుంటామని అన్నారు. 1956 సంవత్సరం నుండి ఏజెంట్లకు ఇస్తున్న కమిషను ఒకే విధంగా ఉంటుందని అయితే అక్టోబర్ 1వ తేదీ నుండి దానిని ఏడు శాతం తగ్గించారని వేతన సవరణ ప్రకారం ఏజెంట్లకు ఇస్తున్న కమిషన్ను పెంచవలసి ఉండగా పెంచకపోగా తగ్గించటం ఏం న్యాయమని వారు ప్రశ్నించారు. ఇప్పటివరకు ఇస్తున్న లక్ష రూపాయల పాలసీలను రద్దుచేసి కనీస పాలసీ రెండు లక్షలగా పెంచారని 2 లక్షల పాలసీకి ఏడాదికి 13 వేల రూపాయలు చొప్పున గ్రామీణ ప్రాంతాల్లో పేదలు ఎలా కట్టుకోగలరని వారు ప్రశ్నించారు.ఇన్సూరెన్స్ చేసుకునే వారి వయసు పరిమితి 55 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలకు తగ్గించారని దీనివలన ఇన్సూరెన్స్ అవసరం ఉన్న గ్రామీణ ప్రాంతాలలో పేద వారికి ఇన్సూరెన్స్ పాలసీ అందని ద్రాక్షగా మిగులుతుందని వారు వాపోయారు.

గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేకుండా చేయడానికి ప్రైవేట్ కంపెనీల కుట్రగా భావిస్తున్నామని వారు అన్నారు. పాలసీదారులకు బోనస్ పెంచాలని పాలసీ ప్రీమియంలపై వేస్తున్న జిఎస్టి తగ్గించాలని పాలసీదారులు తీసుకుంటున్న లోన్లపై వడ్డీ తగ్గించాలన్నదే తమ పోరాటమని వారు అన్నారు. కస్టమర్ కు బోనస్ రేట్లు పెంచాలని పెంచిన ప్రీమియం రేట్లు తగ్గించాలని తగ్గించిన కమిషన్ యధావిధిగా ఉంచాలని ఎల్ఐసి ఏజెంట్లు అందరూ దేశవ్యాప్తంగా యూనియన్లకు అతీతంగా పోరాడుతున్నారు. ఈ పోరాటం పై యాజమాన్యం వైఖరిని బట్టి తమ తదుపరి కార్యాచరణ ఉంటుందని వారు అన్నారు. "సేవ్ ఎల్ఐసి", "సేవ్ కస్టమర్", "సేవ్ ఏజెంట్", ఇదే మా నీనాధమని మా నిరసన కార్యక్రమం అంతా శాంతియుతంగా చేసుకుంటామని తమకు అందరూ సహకరించాలని వారు కోరారు.

అక్టోబర్ 17,18వ తేదీల్లో పెరవలి మండలంలో పల్లె పండుగ

పెరవలి, మేజర్ న్యూస్ : అభివృద్ధికి దూరమైన గ్రామాలు మళ్ళీ అభివృద్ధి బాట పట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పెరవలి మండలంలోని 10 గ్రామాలలో ఈ నెల 17వ తేదీ 18వ తేదీల్లో పల్లి పండుగ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో సిహెచ్ వి రమణ తెలిపారు ఆయన తెలిపిన వివరాలు ప్రకారం 17వ తేదీన అజ్జరం, కాకరపర్రు గ్రామాలలో 18వ తేదీన పెరవలి, కొత్తపల్లి అగ్రహారం, ఖండవల్లి, ముక్కామల, అన్నవరప్పాడు, మల్లేశ్వరం, కడింపాడు, పిట్టలవేమవరం గ్రామాల్లో ఈ పల్లెపండుగ కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన ఈ పనులను పల్లె పండుగ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తారని అన్నారు.

ఘనంగా ముగిసిన శరన్నవరాత్రి వేడుకలు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : వేములూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం నందు శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ముగిసాయి. శ్రీదేవి శరన్నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని వేములూరు గ్రామంలోని ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం నందు మంగళవారం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 3000 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షణలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి.దవి నవరాత్రి వేడుకలు సహకరించిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పిఠాపురం ఆరోగ్య కేంద్రాన్ని ఆధునికరిస్తాం

- అవసరమైన వైద్య సిబ్బందిని నియమిస్తాం
- కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్

పిఠాపురం,మేజర్న్యూస్ : పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునికీకరించడంతోపాటుఅవసరమైనవైద్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. పిఠాపురం సీహెచ్సీకి కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద ఏర్పాటు చేసిన ఎక్స్ రే మిషన్ ఇతర వైద్య పరికరాలను మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎస్ఎన్ వర్మ, జనసేనా నాయకులు మర్రిడ్డి శ్రీనివాసు, కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బందితో కలిసి రెబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సీహెచ్సీ అవుట్ పేషెంట్ వివరాలు, ప్రస్తుత ఆసుపత్రి అవసరాలు, మరుగుదొడ్ల పరిస్థితి, త్రాగు నీరు ఇతర సదుపాయాలు వంటివివరాలనుఆసుపత్రిసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రసూతి విభాగం వార్డును, అందులోని వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు సూచనలు మేరకు పిఠాపురం చుట్టుపక్కల



ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న సీహెచ్సీని అన్నివిధాలా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. నిత్యం నమోదవుతున్న ఓపీ సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రిని ఆధునికరించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలుకల్పించడం,సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు.సీహెచ్సీకి కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.15లక్షలతో ఎక్స్రే మిషన్ సమకూర్చిందన్నారు. నేటి నుంచి ఎక్స్రే సేవలు అందుబాటులో ఉంటాయని,ఈసీహెచ్సీని ఏరియా ఆసుపత్రిగా ఆధునికరించేందుకు అవసరమైన ప్రతిపాదనని సిద్ధంచేయడం జరిగిందని,ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయి జిల్లా కలెక్టర్ తెలిపారు. సీహెచ్సీలో అవసరమైన రోడ్లు, భవనాల మరమ్మత్తులు మెయింటినెన్స్ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని వీటితో ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ ఆదేశాలప్రకారం పిఠాపురం నియోజక వర్గానికిసంబంధించి ముఖ్యమైన 38 అంశాలకు గుర్తించామన్నారు. ఈ పనులను రానున్న దీపావళి నాటికి ఒక్కొక్కటి కొలిక్కి తీసుకురావడం జరుగుతుందని, ఇప్పటికే ఇందులోని 9 పనులను గత రెండు రోజుల క్రితమే పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వచ్చే మూడు నెలలో ఈ 38 అంశాలను ప్రభుత్వం, సీఎస్ ఆర్ నిధుల సహకారంతో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పిఠాపురం సీహెచ్సీ సూపరిండెంట్ డా.సుజాత, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ఎన్.కనకారావు,తహసీల్దార్ వివి. గోపాలకృష్ణ, కోరమండల్ ఇంటర్నేషనల్ సంస్థకాకినాడ జిల్లా యూనిట్ హెడ్ సీహెచ్.శ్రీనివాసరావు, జీఎంహెచ్ఆర్ పి.పద్మనాభం,సీఎస్ఆర్ మేనేజర్ కె.వంశీకృష్ణ,ఆసుపత్రి సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి శాలివాహన సంఘ కార్తీక వన సమారాధన

అంబాజీపేట, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కుమ్మరి శాలివాహన సంఘం సమావేశం జరిగింది. మాచవరం గ్రామంలో సంఘ భవనం నందు మంగళవారం సంఘ అధ్యక్షులు మానేపల్లి వీర బ్రహ్మం అధ్యక్షత న సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అభివృద్ధికి అందరూ కృషిచేయాలని అన్నారు. మన సంఘం ఆధ్వర్యంలో జరిగే కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించేందుకు అందరూ సహకరించాలన్నారు. నవంబరు 17 తేదీన వనసమారాధన నిర్వహించేందుకు సమావేశంలో సభ్యులు అందరూ ఆమోదించారని వీర బ్రహ్మం తెలిపారు. అనంతరం ఈ సంఘానికి సలహాదారులుగా దొడ్డుపట్ల శ్రీనివాస్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈమావేశానికి ప్రధాన కార్యదర్శి దాలిపర్తి భీమేశ్వరరావు, ఆదుర్తి నారాయణమూర్తి, సఖినేటిపల్లి పెద్దిరాజు, ర్యాలీ శ్రీనివాస్ వాడయార్, అంబటి వెంకట సుబ్రమణ్యం, పుల్లేటికుర్తి రత్నం, మంతెన శ్రీనివాస్, కపిలేశ్వర సుబ్బారావు, తానేలంక వెంకటేశ్వరరావు, కొడమంచిలి సూరిబాబు, వివిధ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

రూ.16లక్షల సీఎస్ఆర్ నిధులతో క్రీడా సామాగ్రి పంపిణీ

- విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడా నైపుణ్యం పెంపొందిస్తాం
- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

పిఠాపురం,మేజర్న్యూస్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. పిఠాపురం ఆర్.ఆర్.బీ.హెచ్.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎస్ఎన్ వర్మ, జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి విద్యార్థులు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. తొలుత జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు పాఠశాలలోని విద్యార్థులు మరుగుదొడ్లును, వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం, మధ్యాహ్నం భోజనం నాణ్యత ఇతర పనులను పరిశీలించి పాఠశాల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ... పిఠాపురం నియోజకవర్గంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు నాణ్యమైన విద్యను బోధించడం పాటు విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గంలో క్రీడా మైదానాలు ఉన్న 32 ప్రభుత్వ పాఠశాలనుగుర్తించామన్నారు. ఈ 32 పాఠశాల విద్యార్థులకు రూ.16 లక్షల నిధులతో ప్రతి పాఠశాలకు 21 రకాల క్రీడా పరికరాలతో కూడిన రెండేసి కిట్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తొలిదశలో భాగంగా నేడు 14 పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఒక్కొక్క కిట్ చొప్పున పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు.. క్రీడలు పట్ల ఆసక్తిని పెంపొందించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలకుపంపిణీ చేస్తున్న క్రీడా సామాగ్రిని సక్రమంగా వినియోగించుకుంటూ... విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ క్రీడా అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల వ్యయామ ఉపాధ్యాయులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సహకారబ్యాంకు సీఈవో ఇచ్చిన సర్కులర్ తక్షణమే ఉపసంహరించుకోవాలి

- అవసరమైతే సమ్మెకు సిద్ధపడతామని హెచ్చరిక - ఉద్యోగుల తొలగింపు ఆపేవరకు సహాయ నిరాకరణ

కాకినాడ, మేజర్ న్యూస్ : ఏపీ స్టేట్ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా విస్తృత సమావేశం కాకినాడ జిల్లా అధ్యక్షులు కడగల ఆదినారాయణ అధ్యక్షతన కాకినాడ ఆర్టీవో రోడ్డునందు గల సహకార రంగ ఉద్యోగుల భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకటరామయ్యా, రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యన్నారాయణ హాజరై మాట్లాడుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో ఏడో తేదీని ఇచ్చిన సర్కులర్లో 2019 తర్వాత సహకార ఉద్యోగులగా నియమింపబడినవారిని తొలగించాలని, 60 సంవత్సరాల వయసు పూర్తి అయినవారిని తొలగించి, కోర్టు అనుమతిలేనివారు పొందిన జీతాలను తిరిగి చెల్లించాలని ఇచ్చిన ఆదేశాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో నిరవధిక సమ్మెకు సిద్ధపడతామని హెచ్చరించారు. 15వ తేది నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, అధికారులు పెట్టె జూమ్ మీటింగులు, ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్లను బహిష్కరిస్తున్నట్లు కార్యాచరణ ప్రకటించారు. 21వతేది కాకినాడ డిసిసిబి బ్యాంకు వద్దకు ఉద్యోగులందరూ హాజరయ్యి సర్కిలర్కి వ్యతిరేకంగా జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, కోనసీమ జిల్లా అధ్యక్షులు వై.రామచంద్రరావు, కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నరసరాజు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కె.వి.వి. సత్యనారాయణ, ఉమ్మడి గోదావరి జిల్లాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ నెల 18వ తేదీన విజయ బేతాళస్వామి వాహన మహోత్సవం, తీర్థం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : దశమి నవరాత్రులను పురస్కరించుకుని అంబాజీపేటలో నిర్వహించే విజయ బేతాళస్వామి వాహన మహోత్సవం, తీర్థంను ఈ నెల 18వ తేదీన జరపనున్నట్లు శెట్టిబలిజ అభ్యుదయ సంక్షేమ సంఘ అధ్యక్షుడు దొమ్మేటి రామారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం సత్యఅర్జున మోహనరావులు తెలిపారు. స్థానిక శ్రీనివాసనగర్లో ఉన్న బేతాళస్వామి ఆలయం వద్ద 13 పొలాల పెద్దలు, యువకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 16వ తేదీన నిర్వహించిల్సిన బేతాళస్వామి వాహన మహోత్స వేడుకలను బంగాళాఖాతంలో ఏర్పడిన వాయగుండం కారణంగా 18వ తేదీకి మార్పు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాన్ని, తీర్థాన్ని జరుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి మట్టపర్తి రాము, దొమ్మేటి సత్యమోహన్, విత్తనాల ఇంద్రశేఖర్, దొమ్మేటి శ్యామ్, మట్టపర్తి సోమేశ్వరరావు, 13 పొలాల పెద్దలు. యువకులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

- అబ్దుల్ కలాం సేవలను కొనియాడిన కొత్త కొండబాబు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట గ్రామీణ గ్రంథాలయం ఆవరణలో గ్రంథాలయ అధికారి కె ఉదయ భాస్కరరావు ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు ముఖ్య అతిథిగా హాజరై ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఏపి.జె. అబ్దుల్ కలామ్ 1931 అక్టోబరు 15 జన్మించారని భారత 11 వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త. అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్ధీన్ అబ్దుల్ కలామ్. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందాడు. ఆయన దేశ రక్షణ కోసం క్షిపణి తయారు చేయడంలో శాస్త్రవేత్తగా పని చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సలాది వెంకటేశ్వరరావు, చంద్రమౌళి వెంకట శాస్త్రి, బల్లనాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనకై భూమి పూజ

అల్లవరం,మేజర్న్యూస్ : అల్లవరం మండలం మొగలమూరు గ్రామపంచాయతీ పరిధిలోని సిగరట్లపల్లి గ్రామంలో "పల్లె పండుగ" కార్యక్రమం పురస్కరించుకొని అమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అయితబత్తుల ఆనందరావు విచ్చేసి సిగరట్లపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనకై భూమి పూజ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి అల్లవరం మండల ప్రధాన కార్యదర్శి కట్టా నారాయణమూర్తి, మొగలమూరు గ్రామపంచాయతీ సర్పంచ్ రాయుడు విష్ణు, పంచాయతీ కార్యదర్శి కనక, నార్ని కుమారస్వామి, అల్లూరి గోపాలకృష్ణంరాజు, బొంతు నాగేశ్వరరావు, చింతా నానాజీ, అల్లు సత్తిబాబు, యాళ్ల బిందాస్, పొన్నమండ శ్రీను, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

వడ్లమూరులో పాలం పిలుస్తోంది కార్యక్రమం

పెద్దాపురం, రూరల్, మేజర్న్యూస్ : పెద్దాపురం మండలం, వడ్లమూరు గ్రామంలో మంగళవారం వ్యవసాయాధికారి కె.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల వలన వరి పంటలో దోమపోటు ఆశించే అవకాశం ఉందని, దీని నివారణకు పెక్సలాన్ ఎకరానికి 94మి.లీ. లేదా చెస్ ఓషిన్, ఉలావంటి మందులు పిచికారి చేయాలన్నారు. అనంతరం రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై అవగాహన కల్పించారు. అలాగే చిరుపొట్ట దశ, గింజ పాలు పోసుకునే దశలో ఎకరానికి 25 కెజిలు పొటాష్ తప్పనిసరిగా వేయాలని, దాని వలన గింజ నాణ్యత, బరువు పెరుగుతుందని, ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు దేవళ్ళ సతీష్, వెటర్నరి సిబ్బంది, రైతులు, ఏఇఓ ప్రసాద్, వ్యవసాయ సహాయకులు శ్రీవాణి, సాహితి, అఖిల్, ఏపిసిఎంఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : మండల వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖల ఏలేశ్వరం మండలం పెద్దనపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) అధ్యక్షతన నిర్వహించిన ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారని బి. జ్యోతి మాట్లాడుతూ వరిలో దోమ గోధుమ వర్ణపు తెల్లమచ్చ దోమలు దుబ్బుల అడుగున నీటిమట్టం పై వుండి దుబ్బులనుండి రసాన్ని పీలుస్తాయన్నారు. వాటినివారణకు బూప్రొపెజిస్ 1.6 మీ.లీ లేక ఇథోఫెన్ ప్రాక్స్ 2.0 మి.లీ. లేక ఎసిఫేట్ 1.5 గ్రా. లేక ఇమిడాక్లోప్రిడ్ ఎథిప్రోల్ 80 డబ్ల్యుజి 0.25గ్రా. లేక మోనోక్రోటోఫాస్ 2.2 మి.లీ. లేదా పైమెట్రోజన్ 0.6 గ్రా. లీటరు నీటికి కలిపి వాడాలన్నారు. సాధారణ వ్యవసాయములో పెరుగుతున్న సాగు ఖర్చులను తగ్గించి వ్యవసాయ దిగుబడులు తగ్గకుండా సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడమే పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని రైతులకు కోరారు. డ్రోన్ టెక్నాలజీ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోంది. వ్యవసాయ పనుల్లో ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయి, కూలీల కొరత, ఖర్చులు పెరగడంతో డ్రోన్ల ద్వారా మందులు పిచికారీ చేస్తూ ఎకరానికి మూడు వేల చొప్పున ఆదా అవుతుందన్నారు. డ్రోన్ ను వాడటం ద్వారా ఒక ఎకరానికి కేవలం 400 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది అని డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేయడంతో ఇటు సమయంతో పాటు అటు కూలీల ఖర్చు కూడా కలిసి వస్తుందని మందుల పిచికారికి 5 గురు కూలీలు చేసే పనిని డ్రోన్ ఒక్కటే చేస్తుంది. టైం కూడా 60 శాతం ఆదా అవుతోందని నీరు, మందు ఖర్చును, సమయాన్ని తగ్గించవచ్చని . డ్రోన్కు టెక్నాలజీ గురించి చెప్పడం రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) మాట్లాడుతు పొలంపిలుస్తుంది. వ్యవసాయ మరియు ఉద్యాన అనుబంధంశాఖల వారు ఆధునిక మరియు సాంకేతిక విధానాన్ని మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు ప్రయోజకరంగా వుంది అని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారిని శ్రీవల్లి, గ్రామం టీ.డి.పి నాయకులు, గ్రామం రైతులు, గ్రామ, వెటరినరీ, ప్రకృతి, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొత్త అధికారులతో తొలి సమావేశం

కరప, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల అధ్యక్షులు పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎండిఓ అనుపమ, తాసిల్దారు సత్యనారాయణ, మండల పరిషత్ ఏవో, ఇతర అధికారులు కొత్తవారే. ఈఓఆర్డి శ్రీనివాసరావు గతంలో పనిచేసే తిరిగి బదిలీపై ఇక్కడికి చేరారు. ఈ నేపథ్యంలో జరిగిన సమావేశంలో అంతంత మాత్రంగానే చర్చలు జరిగాయి. జడ్పిటిసి యాళ్ల సుబ్బారావు సమావేశానికి హాజరు కాలేదు. వివిధ శాఖలపై చర్చించారు. అధికారులకు తొలి సమావేశం కావడంతో ముందుగా సభ్యులను పరిచయం చేసుకున్నారు. మంచినీటి విషయంలో సర్పంచులు తీవ్ర సమస్యలు లేవనెత్తారు. కలుషిత మంచినీరు వస్తోంది, రోగాలు విజృంభిస్తున్నాయి,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అదేవిధంగా కరెంట్, వ్యవసాయ శాఖలపై కూడా సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు సరైన వివరణ ఇవ్వలేకపోయారు.

రౌతులపూడి సచివాలయం వద్ద మురికి నీరు

రౌతులపూడి,మేజర్ న్యూస్:గ్రామాల్లోని పారిశుద్ధ్యనికే ఆదర్శంగా ఉండవలసిన గ్రామ సచివాలయ కార్యాలయాలు మురికి కూపంగా మారాయి. ప్రతినిత్యం అధికారులు విధులు నిర్వహిస్తున్న సచివాలయ కార్యాలయాలు వద్ద మురికి నీరు దుర్భంతం వెదజడుతుంది. దీంతో ఈగలకు దోమలకు పలు క్రిమి కీటకాలకు నిలయంగా మారాయి.రౌతులపూడి గ్రామ సచివాలయం టు వద్ద మురికి నీరు డ్రైనేజీ వ్యవస్థ లేక ఎక్కడబడితే అక్కడ నిలిచిపోతుంది.పూర్తి డ్రైనేజీ సౌకర్యం ఉండేది.సచివాలయం నిర్మాణం సమయంలో డ్రైన్ కప్పబడింది. అప్పటినుండి పై వీధి కాలువల నుండి వచ్చే నీరు సచివాలయం వద్ద,ఎదురుగా ఉన్న ఇల్లులు వద్ద నిలిచిపోతుంది. దీంతో చుట్టుపక్కల గృహాలు వారు సచివాలయ సిబ్బంది రైతులు అసౌకర్యానికి గురవుతున్నారు.నిత్యం అధికారులు పర్యవేక్షణ ఉన్న పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పూర్వపు డ్రైనేజీ యదావిధింగా ఏటిలో పోయేవి మార్గాన్ని డ్రైనేజీ పునరుద్దించాలని గ్రామస్తులు కోరుతున్నారు.గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షణ అధికారులుకు,మండల స్థాయి అధికారులుకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం నుండి వచ్చే 15 ఆర్థిక సంఘం నిధులు రికార్డులుకే పరిమితం అవుతున్నాయే తప్పా ఆచరణకు నోచుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దించాలని ప్రజలు కోరుతున్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధికి కాకినాడ దాతలు రూ.10.26 లక్షలు అందజేత

– చెక్‌లను సిఎం చంద్రబాబుకు అందజేసిన ఎమ్మెల్యే వనమాడి



కాకినాడ, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధికి కాకినాడ సిటీ నియోజకవర్గం నుండి పలువురు దాతలు తమ విరాళాలను అందజేశారు. ఇలా సమకూరిన 10 లక్షల 26 వేల రూపాయల చెక్ లను కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి ఆయనకి అందజేశారు. ఈ సందర్భంగా కాకినాడ నగర అభివృద్ధి, స్మార్ట్ సిటీ నిధులు మంజూరు మరియు కాకినాడ పోర్ట్ తదితర అంశాలపై చంద్రబాబు నాయుడుతో శాసనసభ్యులు వనమాడి కొండబాబు చర్చించారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వాసంశెట్టి సత్యం

రామచంద్రాపురం,మేజర్‌న్యూస్ : రామచంద్రపురం మండలం తాళ్లపాలెం గ్రామపంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సుమారు ఒక కోటి 29 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, గోకులాలు, ఇతర అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం శంకుస్థాపనలు చేశారు. అడపా వారి సావరం నుండి తోగరువారి సావరం వరకు సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పద్మజ్యోతి, పంచాయతీరాజ్ డిఇ చింతా భూషణ్ ప్రసాద్, ఏ.ఏసురత్నం, అడపా వారి సావరం వనిమిరెడ్డి పకీర్, తొగారు సురేష్, విష్ణుమూర్తి, తాళ్లపొలం టిడిపి నాయకుడు వనుం రాజు, వనమిరెడ్డి ఆంజనేయులు, ఉట్రుమిల్లి సర్పంచ్ అయ్యల రాంబాబు, నున్న చిట్టిబాబు, గంగన్న, మేడిశెట్టి భాస్కరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరి భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర సాధన సాకారం

– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

అమలాపురం, మేజర్‌న్యూస్ : 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా అందరూ భాగస్వాములై కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పిలుపు ఇచ్చారు. సోమవారం రాత్రి అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ వివిధ జిల్లాల కలెక్టర్లు వివిద అధికారులతో నిర్వహించి 15% వృద్ధిరేటుతో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ మరియు మండల, మున్సిపల్, జిల్లాస్థాయిలలో కార్యా చరణ ప్రణాళికలు తయారీ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ విజన్ స్వర్ణాంధ్ర 2047 నాటికి ప్రపంచం లోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ను నిలపడానికి కేంద్ర ప్రభు త్వం వికసిత్ భారత్ లక్ష్యంగా ముందు కు వెళు తోందని చెప్పారు. అందులో భాగంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సీఎం సంకల్పించారన్నారు. అధికారులు బాధ్యతతో శ్రమిస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోగలమ న్నారు.

ప్రాథమిక రంగ సెక్టార్‌లో వ్యవసాయం ఉద్యాన అనుబంధ రంగాలు, కోస్తా వెంబడి ఆక్వా మత్స్య ఆధారిత యూనిట్లు, పారిశ్రామికీకరణ సర్వీస్ సెక్టర్లు వారిగా పారామీటర్ల నిర్దేశించుకుని డాక్యు మెంటు ఐదు సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు. పెద్దసంఖ్యలో ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటేనే అభివృద్ధి బాటలో పయనించగలమన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు ఉండాలన్నారు. నాణ్యమైన జీవితాన్ని గడిపేందుకు అవసరమైన ప్రణాళికలను కూడా రూపకల్పన చేయాల న్నారు ప్రతి గ్రామానికి తాగునీరు అందాలనీ అందరికీ మరుగుదొడ్లు ఉంటేనే స్వచ్ఛత సాధ్యమవుతుందని సూచించారు. విద్యతోనే ప్రజల్లో అసమానతలు పూర్తిగా తొలగిపోవాలన్నారు. ప్రపంచ స్థాయిలో పోటీప డేలా యువత అభివృద్ధి చెందాలంటే విద్యారంగం కీలకమన్నారు. రాష్ట్రం 15% వార్షిక వృద్ధిరేటును ఆకట్టుకునేలా లక్ష్యంగా పెట్టుకుం దన్నారు. కొత్త పాలసీలతో 15% ఆర్థిక వృద్ధి సాధించాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలపై దృష్టిపెట్టాలని వివిధ ప్రభుత్వ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాల ద్వారా ఆర్థిక వృద్ధి సాధిం చాలన్నారు. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవల రంగాల్లో వృద్ధిపై ప్రతి శాఖలో కొత్త పాలసీలు తీసుకుని వచ్చి వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతోపాటు వారిపై అదనపు భారం లేకుండా ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో సమగ్ర యాంత్రీకరణ ద్వారా సాగు పెట్టుబడి ఖర్చులు తగ్గించాలన్నారు

ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమన్నారు. ప్రజల తలసరి ఆదాయం పెంచేందుకై అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని నిర్దేశించారు. ఆయా రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలు సిద్ధపరచాలని అధికారులను ఆదేశించారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి, వారికి అవకాశాలు కల్పించడానికి దోహదపడాలనివిజ్ఞప్తిచేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సామర్లకోట మండలంలో డిస్లెక్షియా ర్యాలీ

సామర్లకోట, మేజర్‌న్యూస్ : విద్యార్థులలో ప్రధానంగా చదవడం రాయడం వంటి సామర్లకోట మండల విద్యాశాఖ అధికారి పి.పుల్లయ్య గారి అధ్యక్షతన విద్యను నేర్చుకునే విభిన్నతను కలిగి ఉన్న విద్యార్థులను గుర్తించడానికి డిస్లెక్షియా వారము ప్రతి సంవత్సరం అక్టోబర్‌లో జరుపుకునే గ్లోబల్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం అయినది. డిస్లెక్షియా అనగా విద్యార్థులలో ప్రధానంగా చదవడం రాయడం వంటి నైపుణ్యాలపై ప్రభావం చూపించి తక్కువ తెలివి లేదా నేర్చుకునే లోపమని దానిని గుర్తించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని ఉపాధ్యాయులకు ప్రత్యేక ఉపాధ్యాయులకు పుల్లయ్య ఈ కార్యక్రమంలో భాగంగా తెలియజేసి ఉన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కె దుర్గారాంబాబు జి హేమ కొండయ్య దొర పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్ సత్యవతి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక ఉపాధ్యాయులు జీవివి ప్రసాద్ గారు , ఉప్పరగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయిని బేబీ నాగేశ్వరి గారు, ఐఆర్పీలు అనిత పద్మావతి విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు జగ్గంపేట హైస్కూల్ విద్యార్థులు

జగ్గంపేట,మేజర్‌న్యూస్ : జగ్గంపేట హైస్కూల్‌కి చెందిన 9 మంది క్రీడాకారులు కబడ్డీ మరియు పవర్ లిఫ్టింగ్ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకుఎంపికైనట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీఎస్ రంగారావు తెలియజేశారు, అండర్ 14 కబడ్డీ విభాగంలో సిహెచ్ పుష్ప బి రత్నకుమారి సిహెచ్ రితిక జ్యోతి జి శశాంక్ డి దుర్గాప్రసాద్. అండర్ 17 కబడ్డీ విభాగంలో ఎం శ్యామ్ ఎ గంగాభవాని. పవర్ లిఫ్టింగ్ విభాగంలో పి రాణి కె.ప్రసన్న కుమార్‌లు ఎంపికైనట్లుగా తెలియజేశారు ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు విద్యార్థిని విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని మంచిగా ఆటలాడి స్కూలుకి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులకు అభినందించారు ఎంపిక అయిన క్రీడాకారులను మరియు పాఠశాల పిడిలు బి.మురళికుమార్ ,బి.నీలకంఠేశ్వరరావు లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీఎస్ రంగా ఉపాధ్యాయులు కృష్ణ మోహన్, మూర్తి, హుస్నారా బేగం మరియు పాఠశాల బోధనా, బోధ నేతర సిబ్బంది అభినందించారు.

ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన అమలు, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు వంటి అంశాలపై మంగళవారం కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని విద్యుత్తు, నెడ్క్ కాఫ్, జిల్లా పరిషత్తు, లీడ్ బ్యాంక్ తదితర శాఖల అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం రూపొందించిన గొడ పత్రికను జిల్లా కలెక్టర్.. అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన కింద రాయితీతో ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లును తగ్గించుకోవచ్చు అన్నారు. ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులకు విద్యుత్ బిల్లు వస్తుందని, ఇంటి పై కప్పు పై కనీసం 10 చ.మీ./ 100 చ.అ. స్థలంలో 1కే డబ్ల్యుపీ సామర్థ్యం కలిగిన సోలార్ ప్రూఫ్ ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ పథకానికి తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాలు లభిస్తాయని, పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకునే చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఈ పథకం కింద ఇప్పటివరకు 1027 మంది తమ పేర్లు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. ఇందులో 421 మంది మాత్రమే దరఖాస్తు రుసుము చెల్లించినట్లు ఆయన వివరించారు. క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని పేరు నమోదు చేసుకున్న వారందరిని సంప్రదించి మిగిలిన దశలు కొనసాగించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా పరిషత్తు సీఈవో వీవీవీఎస్.లక్ష్మణరావు, ఎల్డీఎం పీహెచ్ఎస్వీ ప్రసాద్, నెడ్క్ కాఫ్ అభివృద్ధి అధికారి కెఎస్ఎస్. ఉదయ భాస్కర్, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.ప్రసాద్, కాకినాడ, పెద్దాపురం, జగ్గంపేట ఈఈలు ఎన్.ఉదయ భాస్కర్, ఎ.వి.ఎన్.డి.ఎస్. ప్రభాకర్, బి.వీరభద్రరావు, ఏడీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 58 వేల రూపాయలు అందించిన సర్వోదయ చిన్నారులు

– మంత్రి దుర్గేష్ ద్వారా అందించిన విద్యార్థులు

పెరవలి, మేజర్ న్యూస్ : ఆ చిన్నారుల సాయం చాలా పెద్దది ఇటీవల వచ్చిన వరదల్లో విజయవాడ వాసుల కష్టాలు టీవీలలో చూసి చలించిన తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలోని సర్వోదయ విద్యానికేతన్ విద్యార్థిని విద్యార్థులు తమ తల్లిదండ్రుల వద్ద తెలిసిన వారి వద్ద ముఖ్యమంత్రి సహాయనిధి కి ఇవ్వడానికి 58 వేల రూపాయలు ప్రోగు చేశారు. సదరు సొమ్మును పెరవలి మండలం ఖండవల్లి గ్రామానికి వచ్చిన రాష్ట్ర టూరిజం సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు అందించారు. ఈ చిన్నారుల సాయం తన ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడం తనకు చాలా సంతోషంగా ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ విద్యానికేతన్ అధినేత సైపురెడ్డి గంగాధర్ రావు మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ఫ్రీ పెరేడ్ క్యాంప్ సెలెక్షన్స్

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో మంగళవారం జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వెస్ట్ జోన్ ఎన్ఎస్ఎస్ ఫ్రీ పెరేడ్ క్యాంప్ సెలెక్షన్స్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టరేట్ నుండి సైదా రమావత్ సెలెక్షన్ ఆఫీసర్‌గా వ్యవహరించగా జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ సెలెక్షన్స్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల నుండి హాజరైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఎత్తు, బరువు, పరుగు పందెం, మేథో ప్రతిభ, సాంస్కృతిక ప్రతిభ, కమ్యూనికేషన్ స్కిల్స్, పెరేడ్ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు.

జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ మరియు ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టరేట్ ఆఫీసర్ సైదా రమావత్‌లు మాట్లాడుతూ సమాజ సేవ ద్వారా విద్యార్థి వ్యక్తిత్వ వికాస నిర్మాణంకై ప్రారంభమైన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కార్యక్రమాలలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రిపబ్లిక్ డే పెరేడ్ క్యాంప్ ఎంపికలను యూనివర్శిటీ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ పోటీలకు జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల నుండి సుమారు 100మంది హాజరు కాగా ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికలను ఎంపిక చేయగా వారు నవంబర్ 12వ తేదీ నుండి 22వ తేదీ వరకు మహారాష్ట్రలోని జలగావ్ యూనివర్శిటీలో తదుపరి పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ యూనిట్, యుసిఇకె యూనిట్-1, యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్‌లు కె.రమణాజీ, ఎం.వి.ఎస్.వి.కిరణ్మయి, డా. పి.వీరలక్ష్మి, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పనసపాడులో పల్లె పండగ

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం పనసపాడు గ్రామంలో పల్లె పండగ కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమం లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎన్జీవో కాలనీ నుంచి దేవీ ఫిషరీస్ వరకూ రూ. 20 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పూర్తిస్తాయి అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రస్తుతం చేపడుతున్న పనులతో పాటు రానున్న రోజుల్లో విడతలుగా అన్ని అభివృద్ధి పనులు చేపట్టానున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కె హిమ మహేశ్వరి, మండల జేఈ శ్రీనివాస్, గ్రామం పరిధిలోని తెదేపా, కూటమి నాయకులు, పంచాయతీ సర్పంచ్, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు అబ్దుల్ కలాం

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రామచంద్రాపురం బ్రాడీపేటలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న బాబ్జి ఆధ్వర్యంలో నారాయణ స్కూల్లో కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అబ్దుల్ కలాం చిరస్మరణీయుడని ఆయన దేశానికి చేసిన సేవలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కంచు మూర్తి బాబురావు, గొల్లపల్లి కృష్ణ, రవీంద్ర,ఎన్.ఎస్.ఎస్. ప్రసాద్, ప్రిన్సిపాల్ బోసు, సత్యవాడ శ్రీహరి పంతులు, దుర్గారావు, కోలా సూరిబాబు, పెదబాబు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

రామచంద్రపురం నుండి రావులపాలెంకు బస్‌రూటు ఏర్పాటు చేయండి

– బీసీ సెల్ నాయకుడు యాట్ల నాగేశ్వరరావు

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామచంద్రపురం నుండి వయా ద్రాక్షారామ, వెలంపాలెం, నెలపర్తిపాడు, పాణింగపల్లి, పామర్రు, అంగర మీదుగా రావులపాలెం నకు బస్ రూటు వెయ్యాలని నియోజకవర్గం ఎం.బి.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రతీరోజూ వెలంపాలెం చిన్న బజారు సెంటర్‌లో చాలా మంది విద్యార్థులు, వయో వృద్దులు నెలపర్తిపాడు, పాణింగపల్లి వెళ్లేందుకు బస్సు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీరోజూ అటువైపు వెళ్ళే వాహన దారులను బ్రతిమలాడినా ఎవరూ వారిని ఎక్కించుకోరు. వారి బంధువులు వచ్చేవరకూ గంటలకొద్దీ నిరీక్షిస్తున్నారు. గత సంవత్సరం క్రితం ఎంపీ నిధులతో వెలంపాలెం నుండి పాణింగపల్లి వరకు రోడ్డు మరియు వంతెనలు నిర్మించారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు కోరిక మేరకు రామచంద్రపురం నుండి వయా వెలంపాలెం మీదుగా రావులపాలెం వెళ్ళుటకు రోజూ ఉదయం ట్రిప్పు, సాయంత్రం ట్రిప్పు బస్సు ఏర్పాటు చెయ్యాలని కోరారు. త్వరలో ఆర్.టి.సి. డిపో మేనేజర్ మరియు రీజనల్ మేనేజర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని యాట్ల నాగేశ్వరావు తెలిపారు.

"ఎల్‌వన్ " అభ్యర్థులు ఇసుక త్రవ్వకాల్లో నిబంధనలు తప్పక పాటించాలి

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : ఇసుక ఓపెన్ రీచ్‌ల కేటాయించిన "ఎల్‌వన్ " అభ్యర్థులు త్రవ్వకాలు నేపథ్యంలో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలు, కనీస వేతనం సౌకర్యం కల్పించడం ద్వారా జవాబుదారీతనం ఉండేలా పర్యవేక్షణా తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. మంగళవారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ అనుసరించి అక్టోబర్ 16 నుంచి "ఎల్ వన్ " అభ్యర్థులు ఇసుక త్రవ్వకాలు ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 14 ఓపెన్ రిచ్ లని కేటాయించిన వివరాలు తెలియ చెయ్యడం జరిగిందని తెలిపారు. ఆమేరకు సంబంధిత బిడ్డర్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించడంపై పర్యవేక్షణా తప్పనిసరి అని స్పష్టం చేశారు. కనీసం రోజుకి 1000 మెట్రిక్ టన్నులు త్రవ్వకాలు చెయ్యాల్సి ఉంటుందన్నారు.ఎటువంటి యంత్రములు వినియోగించరాదని, త్రవ్వకాల ప్రక్రియ కోసం పనిచేసే వారికి ఉపాధి హామీ కూలీ వేతనం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ఆమేరకు క్షేత్ర స్థాయి అధికారుల పర్యవేక్షణ కీలకం అన్నారు. రీచ్ లలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం, త్రవ్వకాలు, రవాణా, రికార్డుల నిర్వహణ, డెలివరీ తదితర అంశాల విషయంలో ఇప్పటికే సూచించిన సూచనలు ఎటువంటి డివియేషన్ రాకుండా చూసుకోవాలన్నారు. ఎన్జిటి మార్గదర్శకాలు మేరకు ఈ బోట్స్ మాన్ సొసైటీస్ డీసెల్ టేషన్ ప్రక్రియను చేపట్టేందుకు అనుమతులు జారీ చేశామని, అందుకు అనుగుణంగా రీచ్ లో ప్రారంభం కానున్నాయని తెలియ చేశారు. త్రవ్వకాలు కోసం నిర్దేశించిన ప్రకారం ఆయా "ఎల్ వన్" కార్యకలాపాలు పై విజులెన్స్ ఉండాలన్నారు. జిల్లా, డివిజన్ స్థాయి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి వాహనానికి జియో టాకింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈమేరకు క్రాస్ చెక్ చెయ్యడంతో పాటు, డివియేషన్ చేసిన వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు తనిఖీలు ముమ్మరంగా నిర్వహించి, ఆమేరకు నివేదికను డివిజనల్ అభివృద్ధి అధికారి కి పంపాలని కలక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, అదనపు ఎస్పి ఏ వి సుబ్బరాజు , ఆర్డీవోలు ఆర్ . కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఏ డీ మైన్స్ డి. ఫణి భూషణ్ రెడ్డి, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి వై శ్రీనివాస్, ఇరిగేషన్ ఈ ఈ ఆర్. కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం ప్రధాన డ్రైయిన్‌కు మోక్షం కలిగేనా?

– సమస్యను ఎమ్మెల్యే బండారు దృష్టికి తీసుకువచ్చిన ప్రజలు

ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : ఆత్రేయపురం ఎంతో ప్రాముఖ్యం కలిగిన ప్రధాన డ్రైయిన్‌కు మోక్షం కలిగించాలని గ్రామస్తులు మంగళవారం విచ్చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం డ్రైన్ నిండి ఉండడం వల్ల పలు ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఊరంతటికి ముఖ్యమైన ఈ డ్రైన్ సుమారు 20 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కారణంగా వర్షాల సమయంలో పల్లపు ప్రాంతాలన్నీ జలమయం అవుతున్నాయని, డ్రైన్ లో చెత్తాచెదారాలు పేరుకుపోవడం వల్ల మురుగునీరు అంతా నిలవ ఉండి పరిసరాలన్నీ మురికి కోపంలో తయారవుతున్నాయని, దీంతోపాటు దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు. తక్షణం స్పందించి పక్కా డ్రైన్ నిర్మించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు రూపొందించి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈలోగా స్థానిక అధికారులు డ్రైన్ శుభ్రం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, సీనియర్ నాయకులు ముదునూరి రాంబద్ర రాజు, దండు సుబ్బరాజు, ముదునూరి సుబ్బరాజు, గాదిరాజు ప్రసాద్ రాజు, సాగి చక్రవర్తి ఉన్నారు.